700174

No. of Printed Pages : 7

6202

Register Number

# Language – Part I – TELUGU – Paper I

## (Old Poetry, Modern Poetry, Grammar, Prosody and Poetics)

Time Allowed : 3 Hours ]

[ Maximum Marks : 100

**సూచనలు :** (1) ప్రశ్న పత్రిక ముద్రణము సరిగ్గా ఉన్నదా అని చూడుము. ముద్రణలో ఏదేని కొరత ఉన్నప్పుడు గది విచారకునికి తెలియజేయుము.

(2) వ్రాయటానికి నలుపు లేక నీలి ఇంకు ఉపయోగించండి.

**గమనిక :** జవాబులు వివరముగను, సూచించిన విధముగను, స్పష్టముగను, సరళముగను వ్రాయవలెను.

I. ఈ క్రింది ప్రశ్నలలో **ఏవేని నాల్గింటికి** ఐదు పంక్తులలో జవాబులు వ్రాయుము.

Answer **any four** of the following questions in five lines each. **4x2=8**

1. పాలసముద్రము నుండి ఎవరెవరు పుట్టిరి ?

2. భాషా భేదాలు గురించి కవి దాశరథి గారి మనోవేదన వివరింపుము.

3. రాజు రాష్ట్రాదాయమును ఎట్లు విభజింపవలెను ?

4. కోకిలమ్మను గూర్చి తల్లి పడిన వేదనమెట్టిది ?

5. శిశుపాలుని జన్మవృత్తాంతము తెలుపుము.

6. ఇంద్రుని గూఢచారులేమి చేసిరి ? ఏమయ్యెను ?

[ Turn over

**II.** ఈ క్రింది ప్రశ్నలలో **ఏవేని మూడింటికి** పది పంక్తులలో జవాబులు వ్రాయుము.

Answer **any three** of the following questions in ten lines each. **3x4=12**

**7.** ఈశ్వరుడెట్లు సాక్షాత్కరించెను ?

**8.** కృష్ణుడు హంసుని యమునలో అణగద్రొక్కిన విధమెట్టిది ?

**9.** రాజు ఎటువంటి నీతి సూత్రములు పాటింప వలయును ?

**10.** మైత్రీబలుడెట్లు పరిపాలించు చుండెను ?

**11.** 'తోటవంటి లోకాన్ని ఎడారిలా చేయకండి' ఎట్లు ?

**III.** ఈ క్రింది ప్రశ్నలలో **ఏవేని మూడింటికి** పది పంక్తులలో జవాబులు వ్రాయుము.

Answer **any three** of the following questions in ten lines each. **3x4=12**

**12.** సముద్రమును కవి ఎట్లు వర్ణించెను ?

**13.** కృష్ణుడు శిశుపాలుని ఏ విధముగా చంపెను ?

**14.** మంత్రులు రాజుతో ఏమని పల్కిరి ?

**15.** కపట వటువు ఈశ్వరుడెట్టివాడని పల్కెను ?

**16.** కోకిలమ్మ పెళ్ళి ఎవరితో ఎట్లు జరిగినది ?

**IV.** ఈ క్రింది ప్రశ్నలలో **ఏదేని ఒకదానికి** ఇరువది పంక్తులలో జవాబును వ్రాయుము.

Answer **any one** of the following questions in twenty lines each. **1x8=8**

**17.** 'హంపీ యాత్ర' పాఠ్యభాగ సారాంశమును వ్రాయుము.

**18.** పార్వతి కపట వటువునకెట్లు ప్రత్యుత్తరమిచ్చెను ?

**19.** శిశుపాలుడు చేసిన అపరాధములేవి ?

**V.** ఈ క్రింది పద్యపాదమును చదివి, అడిగిన ప్రశ్నలకు జవాబులను వ్రాయుము.

Read the poem and answer the following questions. **4x1=4**

**20.** అజినాషాఢధరుండు ప్రౌఢతరభాషాతిప్రగల్భుండు నీ
రజబంధుప్రతిమాన తేజుడు జటా రాజిచ్ఛటా తామ్ర మూ
ర్ధజుఁడేకాకివటుండు బ్రాహ్మణుఁడు విశ్రమార్థముంబోలె నా
త్రిజగన్మోహనమూర్తి సన్నిధికి నేతెంచెన్ వనాంతంబునన్.

(అ) అజినాషాఢధరుడు ఎవరు ?

(ఆ) ఏకాకి అనగానేమి ?

(ఇ) అజినము అర్థము వ్రాయుము.

(ఈ) త్రిజగన్మోహనమూర్తి ఎవరు ?

**లేదా**

**21.** మొదల బెనిచి పిదప గుదియింప, నెవ్వాఁడుఁ
దనదు తొంటి హీన దశఁ దలంపఁ
డలుగుఁ; గాన శీల మరయుచుఁ గ్రమవృద్ధిఁ
బెనిచి, వేళ వేళ బనులుగొనుము.

(అ) పై పద్యమును రచించిన కవి ఎవరు ?

(ఆ) పై పద్యము ఏ గ్రంథము నుండి గ్రహించబడినది ?

(ఇ) కవి కాలమును, బిరుదమును వ్రాయునది.

(ఈ) కవి రచించిన ఇతర గ్రంథములేవి ?

**VI.** ఈ క్రింది పద్యమును పాదభంగము లేని విధముగా వ్రాసి, ఆ పద్యమునకు భావమును వ్రాయుము.

Fill in the blanks of the given poems and write the summary of each of them :

**22.** పొలుపుగ నెల్లనాడు ....... సేకము పాయదోయనన్. **1x6=6**

**23.** ఈ క్రింది పద్యభాగములందలి ఖాళీలను పూరింపుము. **1x4=4**

వరములు __________ __________

__________ హంసుడు __________

ధర నవతరించె __________

__________ __________ వార్షేయుండై.

[ Turn over

VII. 24. ఈ క్రింది వానిలో **ఏ రెండింటికైన** విగ్రహ వాక్యములు వ్రాసి, సమాసముల పేర్లను వ్రాయుము. **2x2=4**

Resolve **any two** of the following compound words and write their related grammatical names :

(అ) భిన్నసంస్కృతులు (ఆ) అధర్మ భీతి

(ఇ) చుక్క కన్నెలు (ఈ) కరదానము

(ఉ) భీష్మ భీములు (ఊ) అష్టదిగ్గజములు

25. ఈ క్రింది వానిలో **ఏవేని మూడింటికి** వ్యాకరణాంశములను గుర్తించి వ్రాయుము.

Identify **any three** of the following grammatical factors : **3x2=6**

(అ) వర్షాకాలంలో వానలు <u>కురియుచుండును</u>.
(కాలమును తెలుపుము)

(ఆ) <u>పార్వతి</u> కఠోర తపస్సు చేసెను.
(లింగమును తెలుపుము)

(ఇ) కందిపప్పు <u>ధర</u> విపరీతముగా పెరిగెను.
(వచనమును వ్రాయుము)

(ఈ) నిన్న <u>నేను</u> బడికి వెళ్ళితిని.
(పురుషమును వ్రాయుము)

(ఉ) మా నాన్న <u>పండుముసలి</u>.
(భాషా భాగమును వ్రాయుము)

(ఊ) <u>దేశమునకు</u> అధిపతి అధ్యక్షుడు.
(విభక్తిని తెలుపుము)

26. ఈ క్రింది వానిలో **ఏవేని రెండింటికి** వ్యాకరణ కార్యములను వ్రాయుము.

Write **any two** of the following with their grammatical functions. **2x2=4**

(అ) లోకోత్తరులు (ఆ) ఈశ్వరారాధన

(ఇ) అత్యంత (ఈ) కనకంపుగాలువల్

(ఉ) ఏడుస్నాడు (ఊ) నిద్రవోవు

27. ఉదాహరణతో వివరింపుము. 1x4=4

రూపకము

**లేదా**

లాటానుప్రాసము

28. ఈ క్రింది పద్యపాదమునకు గణ విభజన చేసి ఏ పద్యపాదమో వివరింపుము. 1x4=4

తల్లులులేనివారలకు దల్లియు దానయి ప్రోపు సేయుచుం.

**లేదా**

చంపకమాల లేక కంద పద్య లక్షణమును వివరింపుము.

VIII. జత పరచుము :

Match the following : 4x1=4

| | | |
|---|---|---|
| 29. ఎఱ్ఱన | – | శబ్దశాసనుడు |
| 30. శ్రీకృష్ణదేవరాయలు | – | కవి సార్వభౌమ |
| 31. నాచన సోమనాథుడు | – | శంభుదాసుడు |
| 32. శ్రీనాథుడు | – | ఆంధ్ర భోజుడు |
| | – | సాహిత్యరసపోషణ |

IX. సరియైన జవాబును గుర్తించి వ్రాయుము.

Choose and write the correct answer. 16x1=16

33. పర్వతముల రెక్కలను కండించి, గర్వమణిచినవాడు.

(అ) వరుణుడు (ఆ) ఇంద్రుడు (ఇ) భీముడు

34. భాషా భేదము లుండనివాడు.

(అ) అనాగరికుడు (ఆ) ఆటవికుడు (ఇ) నిజమైన నాగరికుడు

[ Turn over

35. రాజులు కార్యభారమును విడువ కూడనివారు ?

(అ) కాపురుషులు (ఆ) కామినులు (ఇ) కామాంధులు

36. ఎకిమీళ్ళు అనగా :

(అ) నరులు (ఆ) వానరులు (ఇ) రాజులు

37. శ్రీకృష్ణుడు వేసిన అస్త్రమునకు భయపడి హంసుడు దూకిన సరస్సు :

(అ) పద్మతీర్థము (ఆ) కాళిందితీర్థము (ఇ) ప్రయాగ తీర్థము

38. శిశుపాలుని వంశము పేరు :

(అ) యాదవ (ఆ) పాండ్య (ఇ) ఛేది

39. బోధిసత్వుని జన్మయేది ?

(అ) మైత్రీబలుడు (ఆ) మైత్రేయుడు (ఇ) మైత్రీనాథుడు

40. తపో దీక్షలో పార్వతీదేవి నడుమునకు ధరించినది :

(అ) వడ్డాణము (ఆ) త్రాడు (ఇ) మౌంజి

41. నాగలాపురమున గల శాల పేరు :

(అ) చంద్ర (ఆ) సూర్య (ఇ) ఇంద్ర

42. లక్ష్మీదేవి ప్రభవించిన చోటు :

(అ) శివుని జటాజూటం (ఆ) పాలసముద్రం (ఇ) మానస సరోవరం

43. తోటలోని పూవులు యుద్ధం చేస్తే తోటంతా ఎలా మార్తుతుంది ?

(అ) నాటక రంగంగా (ఆ) క్రీడారంగంగా (ఇ) రణరంగంగా

44. భోగాలనుభవిస్తూనే బాహ్యాంతశ్శత్రువుల మీద దృష్టి నిలపాలి రాజు దేనిలాగా ?

(అ) ఏనుగు లాగా (ఆ) ఎలుగుబంటి లాగా (ఇ) ఒంటె లాగా

**45.** చిలక తల్లి మహాన్వయంబున నిలిచినవి :

(అ) వేదఘోషలు (ఆ) కావ్యనాటకాలు (ఇ) సాంస్కృతిక వాక్కులు

**46.** కృష్ణుని రథ సారథి :

(అ) సాత్యకి (ఆ) కృతవర్మ (ఇ) బభ్రువాహనుడు

**47.** బభ్రుని భార్యను తన భార్యగా చేసుకున్నవాడు :

(అ) దంతవక్త్రుడు (ఆ) శిశుపాలుడు (ఇ) మురాసురుడు

**48.** మైత్రీబలుని రాజ్యాన్ని చూసి అసూయ చెందినవారు :

(అ) చంద్రుడు (ఆ) ఇంద్రుడు (ఇ) కుబేరుడు

**X.** లోపించిన పద్య పాదమును పూరింపుము.

Complete the missing lines of the poem. **2x2=4**

**49.** ______________________________

సెవ్వరేని దీని నెత్తికొనుడు

______________________________

నడఁగు దీనికతఁ ధయంతకుండు.

**50.** మునిముచ్చుల మాటలు విని

______________________________

లిన ధర్మంబును మొదలుచె

______________________________

- o O o -